


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం






# విముక్త జాతుల అభ్యున్నతికి ప్రాధాన్యమివ్వాలి





భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

సమాజంలో అత్యంత వెనుకబడిన విముక్త జాతుల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టరేట్ సమా వేశ మందిరంలో జరిగిన విముక్త జాతుల దినోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రక కారణాల వల్ల తీవ్ర అణచివేతకు గురైన ఈ వర్గాలకు సామాజిక భద్రతతో పాటు ఆర్థిక పరిపుష్టి కల్పిం చాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బ్రిటిష్ పాలనా కాలంలో ప్రవేశపెట్టిన 'క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్' వల్ల కొన్ని వీర కమ్యూనిటీలు తీవ్ర అన్యాయా నికి గురయ్యాయని కలెక్టర్ పేర్కొన్నారు. పుట్టుకతోనే నేరస్తులుగా ముద్ర వేసి సమాజానికి దూరం చేసిన ఆనాటి దురాచారాలు వారి అభివృద్ధికి పెద్ద ఆటం కంగా మారాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఆ చట్టం రద్దయినప్పటికీ, నేటికీ ఆ వర్గాలు అనేక రకాలుగా వెనుకబడి ఉన్నాయని ఆవే దన వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో వారికి తగిన గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులు, గృహ వసతి కల్పించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాల్సిన అవసరం ఉందన్నారు.

**క్షేత్రస్థాయి నుంచి కార్యాచరణ**

విముక్త జాతుల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి గ్రామీణ స్థాయి నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని సంబంధిత అధికారు లను కలెక్టర్ ఆదేశించారు. మండల పరిషత్ అభి వృద్ధి అధికారులు (ఎంపీడీఓలు), డీఎల్‌పీఓలు, పంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యం చేసి గ్రామాల్లో లోపాలు, అవసరాలను గుర్తించాలన్నారు. ప్రస్తుతం నిర్దిష్ట గణాంకాలు లేనందున, ప్రాథమిక సర్వే ద్వారా అర్హులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో ప్రభుత్వ పథకాలను శాచురేషన్ పద్ధతిలో వర్తింప జేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద అర్హులైన వారికి విడతల వారీగా లబ్ధి చేకూర్చేం దుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

**మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ**

జిల్లా స్థాయి అధికారులు తమకు కేటాయించిన మండలాల్లో పర్యటించినప్పుడు కేవలం విముక్త జాతులకే పరిమితం కాకుండా, వెనుకబడిన అన్ని వర్గాల అవసరాలను గుర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యా, వైద్య రంగాల్లో ఎటువంటి లోటు పాట్లు లేకుండా నాణ్యమైన సేవలను అందించేందుకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఏవైనా క్లిష్టమైన సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

**ప్రజాప్రతినిధుల సామాజిక బాధ్యత ప్రశంసనీయం**

సూర్యాపేట జిల్లా ఎల్లప్పుడూ చైతన్యవంతమైనదని, ఇక్కడి ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సేవలు అందించడం అభినంద నీయమని కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వ కార్యక్రమాలలో వారి భాగస్వామ్యం జిల్లా ప్రగతికి ఎంతగానో దోహదపడు తుందన్నారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జడ్పీ సీఈఓ శిరీష, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విశాల్, మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, కౌన్సిలర్ ఊరా రామ్మూర్తి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, యాదవ సంఘం నాయకులు కోడి లింగయ్య, పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బహుజన మహాసభ సంఘం నుండి వీరబోయిన వెంకట్ యాదవ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర బాధ్యులు చిన్న శ్రీరాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కారం





భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన అర్జీల తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ కి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

## మెడికల్ షాపు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



భానుపురి/సూర్యాపేట టౌన్

మెడికల్ షాపు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్లు బానోత్ సైదులు, తన్వీర్ హుస్సేన్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఒకటో వార్డు కుడకుడ రోడ్డులోని కీర్తినగర్‌లో ఏర్పాటు చేసిన భవిత మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెడికల్ షాపును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు అవసరమైన మందులు,అందుబాటులో ఉంచుతూ నాణ్యమైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యమ ప్రభాకర్, ముషం హరి, కళ్యాణ్ శ్రీనివాస్, పాస్టర్స్ మీసా ల గోవర్ధన్, జలగం డేవిడ్, రాజారత్నం, సామెల్, ఏసు పాదం, అనిల్ కుమార్, శ్రీనివాస్, జనార్ధన చారి, పవన్, సుదర్శన్, సతీష్, గోపి, నిర్వాహకులు కోట సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి





భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధి కారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమ వారం జరుగు ప్రజావాణి కి జిల్లా స్థాయి అధి కారు లు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ ఆదేశా ల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమో దు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్ లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటిక ప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దర ఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దర ఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుం డా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్య లు తీసుకోవాలని అన్నారు. మండల స్థాయిలో ప్రా రంభమైన ప్రజావాణి కి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజల కు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబందించి 36 దరఖాస్తులు, డి పి ఓ 7, మున్సిపాలిటీ 5 , డిఎంహెచ్వో 3, మిగిలిన 19 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 70 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరిం చేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు. ఈ కార్యక్రమాని కి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, సిపిఓ కిషన్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్వో వెంకటరమణ, డిపిఓ యాదగిరి, డిడబ్ల్యూఓ నరసింహారావు జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు

# ప్రజల భద్రతే పోలీసుల ప్రధమ కర్తవ్యం





భానుపురి/ సూర్యాపేట డిఎస్పీ కార్యాలయం

పోలీసు కార్యాలయాల వార్షిక తనికిల్లో భాగంగా సూర్యాపేట జిల్లా డీఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ నరసింహ వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం డీఎస్పీ కార్యాలయంలో నిర్వ హిస్తున్న వివిధ రకాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డీఎస్పీ దర్యాప్తు అధికారిగా వ్యవహరించే ఎట్రాసిటీ కేసులు, తీవ్రమైన చీటింగ్ కేసులు, అలాగే పోక్సో కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారుల ను ఆదేశించారు. చట్ట ప్రకారం నిర్దేశించిన పరిమిత సమయంలోనే ఈ కేసులకు సంబంధించిన విచారణ ను పూర్తి చేసి, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాల న్నారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరుతో పాటు, సిబ్బంది పని తీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ప్రజా భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం:పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటు లో ఉంటూ సేవలు అందించాలని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజా భద్రతకు పోలీసులు ప్రథమ ప్రాధాన్యత తో పని చేస్తున్నాము. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతర తనిఖీలు, విజిబుల్ పోలీసింగ్, కార్డన్ సెర్చ్‌లు నిర్వహించడం, రోడ్డు భద్రతా ప్రమాణాలను పెంపొందించడం నిరంతర ప్రక్రియగా కొనసాగు తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్ర మంలో ఎస్పీ వెంట సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్, సిఐలు రాజశేఖర్, వెంకటయ్య, డివిజన్ పరిధి వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు యాదవేందర్ రెడ్డి, మహేష్, అనిల్ రెడ్డి, స్టోర్ ఆర్ఎస్ఐ అశోక్, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, టెక్నికల్ కానిస్టేబుల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు



భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి సెప్టెంబర్ ఒకటి వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలకు తప్పవు అని సూచించారు. నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులను

## ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలి

-పౌర హక్కులపై అవగాహన కల్పించిన కాంగ్రెస్ పార్టీ 14వ వార్డు ఇంచార్జ్ పంతంగి దశరథ




భానుపురి /సూర్యాపేట టౌన్

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకుంటూ సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ 14వ వార్డు ఇన్చార్జి పంతంగి దశరథ అన్నారు. సోమవారం 14 వ వార్డులో ఏర్పాటు చేసిన పౌరహక్కులు సమానత్వం పై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ ఎస్టీలతో పాటు సమాజంలోని అందరికీ భారత ప్రభుత్వం సమాన హక్కులను కల్పించిందన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వంతో పాటు ఎన్నో హక్కులను ప్రసాదించిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల కు హాని కలిగించే వారు ఎంతటి వారైనా శిక్షార్హులన్నారు. పౌర హక్కులకు ఎలాంటి భంగం వాటిలను ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎంసి వసంత్ కుమార్, టీఎస్ డబ్ల్యూ ఓ ఇందిరా, హెచ్ డబ్ల్యు ఓ మెహబూబా, వార్డు అధికారి రహీం తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో పట్టణ భద్రత మరింత పటిష్టం

-డీఎస్పీ రవి





భానుపురి/నల్గొండ :

సీసీ కెమెరాల ఏర్పాటుతో పట్టణ భద్రత మరింత పటిష్టమవుతుందని మిర్యాలగూడ డీఎస్పీ జి. రవి అన్నారు. మిర్యాలగూడ పట్టణ జ్యువెలరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 3.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 25 సీసీ కెమెరాలను సోమవారం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగభూషణరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... జ్యువెలరీ దుకాణాలు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ఈ కెమెరాలతో దొంగతనాలు, నేరాలను అరికట్టడంతో పాటు, నేరాలకు సంబంధించిన కీలక ఆధారాలను సేకరించడం సులభమవుతుందన్నారు. వ్యాపారుల భద్రత కోసం ముందుకు వచ్చిన జ్యువెలరీ అసోసియేషన్ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# అన్ని రంగాల్లో ఆర్యవైశ్యులు ముందంజలో ఉండాలి



భానుపురి /సూర్యాపేట టౌన్

ఆధ్యాత్మిక, సామాజిక, వ్యాపార రంగాల్లో సైతం ఆర్యవైశ్యులు ముందుండాలని జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు కలకోట లక్ష్మయ్య తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ లో ఇటీవల కిరాణం ఫ్యాన్స్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన వెంపటి రమేష్, పాలవరపు నరసింహారావు, చల్లా విశ్వనాథం లను ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరాణం అండ్ ఫాన్సీ అసోసియేషన్ లో అన్ని కులాల వారు ఉన్నప్పటికీని ఆర్య వైశ్యులను ఎన్నుకోవడం గుర్తించి ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. ఏ ఎన్నికలు జరిగిన మన ఆర్యవైశ్యులు ముందంజలో ఉండాలన్నారు. నీతి నిజాయితీ తోటి అన్ని రంగాల్లో ఆర్యవైశ్యులు సేవలందిస్తున్నారని కొనియాడారు.

**యామా సంతోష్ కు సన్మానం**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం సహాయ కార్యదర్శిగా ఇటీవల ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసినయామాసంతోష్ ను సైతం ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో నాయకులు పోతుగంటి వెంకటేశ్వర్లు, తప్పీ గాంధీ, దేవరశెట్టి సత్యనారాయణ, చల్లా సత్యనారాయణ (కిరాణా), బచ్చు పురుషోత్తం,ఓరుగంటి రామ్మూర్తి, తేలుకుంట్ల జగన్, మంచాల శ్రీనివాస్ గుప్త, శ్రీరంగం రాము, బెలిదె ముకుందం, తల్లాడ శ్రీనివాస్, బూర్లే రామ్మూర్తి కొండ రమేష్, పబ్బతి ప్రవీణ్ కుమార్, ప్రతాపని చక్రధర్, చిత్తలూరు శ్రీధర్,యామ సంతోష్, ప్రొద్దుటూరి నాగ ప్రసాద్ ,తడివిడి శెట్టి కృష్ణకుమార్, బెలిదే రాజేష్, బెలిదే శ్రీను(బంక్ ) , తప్పి అనిల్ కుమార్, ఉప్పలంచు కృష్ణ, వంగవీటి రమేష్, నవిలిపురి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పైసలతో.. సూర్యాపేట రైల్వే పోరాటం

- రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో 'జన హుండీ'
-అధికారుల సమక్షంలో సీల్.. తెరవడం.. లెక్కింపు
-ప్రతి పైసాకూ లెక్క.. పబ్లిక్ ఆడిట్కు సిద్ధం
-ఉద్యమానికి ఆర్థిక అండగా నిలవాలని ప్రజలకు పిలుపు




భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేటకు రైల్వే సాధించాలన్న ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చేందుకు సాగుతున్న ఉద్యమాన్ని ప్రజల భాగస్వామ్యంతో మరింత బలోపేతం చేసేందుకు సూర్యాపేట రైల్వే సాధన సమితి 'జన హుండీ' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఉద్యమ నిర్వహణకు అవసరమైన ఆర్థిక వనరుల కోసం పూర్తిగా ప్రజలపైనే ఆధారపడాలని నిర్ణయించినట్లు సమితి నిర్వాహకులు తెలిపారు. జన హుండీ నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటిస్తామని వారు స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం జిల్లా అధికారుల్లో ఒకరి సమక్షంలో హుండీకి తాళం వేసి, లక్కతో సీల్ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నెల లేదా రెండు నెలల పాటు ప్రజల నుంచి విరాళాలు స్వీకరించి, నిర్ణీత గడువు ముగిసిన తర్వాత తిరిగి అధికారుల సమక్షంలోనే హుండీని తెరిచి అందులో సమకూరిన మొత్తాన్ని లెక్కిస్తామని పేర్కొన్నారు. హుండీ ద్వారా వచ్చిన మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేసి, ఉద్యమ అవసరాల కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయి, ప్రతి పైసాకు లెక్క చూపుతామని నిర్వాహకులు ప్రకటించారు. ఆదాయం, వ్యయాలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజల ముందుంచి పబ్లిక్ ఆడిట్కు సైతం సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. సూర్యాపేట రైల్వే ఉద్యమం ఏ ఒక్క వ్యక్తిదో, సంస్థదో కాదని, ఈ ప్రాంత ప్రజలందరి భవిష్యత్తుతో ముడిపడిన ఉద్యమమని పేర్కొన్నారు. అందువల్ల ఉద్యమ నిర్వహణ కూడా ప్రజల సహకారంతోనే సాగాలన్న ఉద్దేశంతో జన హుండీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. "ప్రజల కోసం సాగుతున్న ఉద్యమానికి ప్రజలే బలం.. ప్రజలే ఆర్థిక అండ" అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మొత్తాన్ని జన హుండీకి అందించాలని కోరారు. చిన్న మొత్తం, పెద్ద మొత్తం అనే తేడా లేకుండా ప్రజలు ఇచ్చే ప్రతి రూపాయినీ ఉద్యమంపై వారి విశ్వాసానికి ప్రతీకగా భావిస్తామని పేర్కొన్నారు. సూర్యాపేటకు రైల్వే సాధించాలనే లక్ష్యంతో సాగుతున్న పోరాటంలో వ్యాపారులు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, వివిధ ప్రజాసంఘాలు, రైల్వే ఉద్యమ అభిమానులు 'జన హుండీ'కి విరాళాలు అందించి ఉద్యమానికి ఆర్థికంగా, నైతికంగా అండగా నిలవాలని సూర్యాపేట రైల్వే సాధన సమితి నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి





-అదనపు కలెక్టర్ భాస్కరరావు

భానుపురి/ యాదాద్రి భువనగిరి:

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్య క్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 67 అర్జీలను స్వీకరిం చారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిం చాలన్నారు. అందు లో రెవిన్యూ శాఖ 46, సర్వే ల్యాండ్స్ 5, వైద్య ఆరోగ్య శాఖ 3, డిఎల్పిఓ 3, మున్సిపాలిటీ 2, గ్రామీణ అభివృద్ధి, సంక్షేమ శాఖ, పంచాయతీ, ఎస్సీ వెల్ఫేర్, కోపరేటివ్, విద్యుత్, స్పెషల్ డిప్యూటీ యూనిట్, విద్య శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జయమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కృతిక, జెడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారి నాగిరెడ్డి ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆలేరు తహసీల్దార్ కార్యాలయం లో ఏసిబి దాడులు

- 14 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఆర్ ఐ, జి పి ఓ



భానుపురి/ ఆలేరు:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నల్గొండ ఏసీబీ జగదీష్ చంద్ర టీం అధికారులు దాడులు నిర్వహించారు. ఆలేరు మండలం కొలనుపాక రెవెన్యూ పరిధిలో గల భూమి ధర్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బుడిగ మహేష్ కు తన తండ్రి నాలుగు ఎకరాలు గిఫ్ట్ డిడి చేశారు. అక్కకు కూడా 2 ఎకరాలు గిఫ్ట్ డిడి చేశారు ఆ విధంగా సంక్రమించిన భూమిని తండ్రి మరణానంతరం వేరే వారికి రిజిస్ట్రేషన్ చేయడం కోసం కొలనుపాక గ్రామ జిపిఓ షేక్ అహ్మద్, ఆర్ ఐ పూర్ణచంద్రరావులు 20వేల రూపాయల లంచం డిమాండ్ చేయగా బుడిగ మహేష్ అంత ఇచ్చుకోలేను అని చెప్పడంతో జిపిఓ అహ్మద్, పూర్ణచందర్ లు 14000 రూపాయలు ఖచ్చితంగా ఇవ్వవలసిందేనని చెప్పడంతో బుడిగ మహేష్ ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. శుక్రవారం రోజు కంప్లైంట్ ఇవ్వగా రెండు రోజులు నిఘా వేసి పక్కా సమాచారంతో ఈ రోజు ఏసీబీ అధికారులు జీపీఓ అహమ్మద్ పూర్ణచంద్రరావు ఆర్ ఐ లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఏ డీఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఏదైనా పనులపై లంచం డిమాండ్ చేస్తే ఏసిబి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు,గాని వాట్సప్ 9440446106 కు తెలియజేయాలని ఫిర్యాదుదారుని పేరు గోప్యంగా ఉంచుతామని నల్గొండ ఏసిబి జగదీష్ చంద్ర తెలిపారు. నిందితులను ఇద్దరిని నాంపల్లి కోర్టులో హాజరు పరిచి విచారించనున్నట్లు తెలిపారు. ఆర్ ఐ పూర్ణచందర్రావు ఇంట్లో కూడా ఈ కేసుకు సంబంధించిన డాక్యుమెంట్స్,ఆదాయానికి మించిన ఆస్తులు ఏమైనా ఉన్నాయా అని ఏ సి బి మరో బృందం తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు.